# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 1 | మార్చి | 2025 | పేజీలు: 7


## మందమర్రి యువతికి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు



3

## శివ్వారం అడివిలో పులి సంచారం

పులి పాదముద్రలుగా నిర్ధారించిన అటవి అధికారులు.

వాహనదారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన.



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివ్వారం అటవి ప్రాంతంలో పులి సంచరిస్తుందని అటవిశాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడవిలో తిరుగుతున్న పులి యొక్క పాదముద్రలు గుర్తించామని అవి పులి అడుగులేనని నిర్ధారించామని తెలిపారు.అడవి మధ్యలో ప్రయాణించే ద్విచక్ర వాహన దారులు ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అలాగే అడవి సమీపంలో పొలాలు ఉండే రైతులు తోడుగా ఎవరినైనా తీసుకెళ్లాలని సూచించారు. పులికి ఏదైనా ఆపద కలిగించాలని చూస్తే వారిని చట్టరీత్యా కటినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు.

## చిన్న పరిశ్రమలు బతకాలంటే

# సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి



సింగరేణి ధర అందుబాటులో లేనందునే

వేరే చోట కొనుగోలు చేస్తున్నాం

వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి

కూడా మాకు ముఖ్యమే

సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న

అనుబంధం కోల్పోవాలని కూడా లేదు

సింగరేణి భవన్‌లో

సీఎండీ ఎన్.బలరామ్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి ..మిగతా 2లో

## ప్రతిష్టాత్మకంగా పాటశాలల్లో డిజిటల్ క్లాసుల

# విద్యా బోధన

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



2



## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

7



### ప్రతిష్టాత్మకంగా పాటశాలల్లో

# డిజిటల్ క్లాసుల విద్యా బోధన


## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశా లలు డిజిటల్ క్లా సులాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. ఈ అవకాశాన్ని విద్యార్థు లు పూర్తిస్థాయిలో సద్వినియో గం చేసుకోవాలని కోరారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాల తాడి హత్నూర్ ని సందర్శించి, బి ఏ ఐఎఫ్ ఎన్జీవో సంస్థ ద్వారా ని ధులు సమకూర్చిన డిజిటల్ క్లాస్ రూమ్, వాటర్ ఫిల్టర్ యూనిట్, లైబ్రరీని శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠ శాలల్లో డిజిటల్ క్లాసుల విద్యా బోధన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం నార్నూ ర్ మండలం తాడిహత్నూర్ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో డిజిటల్ క్లాసుల ను ఆయన ప్రారంభించారు. డిజిటల్ క్లాస్ రూమ్ సదుపాయాలను ఉపా ధ్యాయులు, విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. హెచ్ డి ఎఫ్.సి బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో సీఎస్ఆర్ నిధు లతో మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులకు ఆధునిక విద్య అందించే దిశగా ముందుకు వె ళు తుందని తెలిపారు. ప్రభు త్వ పాఠశాలల్లో ఏర్పాటు చే స్తున్న వసతులను పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకో వాలని, విద్యపై అధిక శ్రద్ధ వ హిస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అ న్నారు. అనంతరం నిర్మాణం లో ఉన్న పనులను పరిశీలిం చారు. ఇందులో ప్రధాఘనోపా ధ్యాయులు మనోహర్, ఉపా ద్యాయులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

# దయగల దాతలారా ఆదుకోండి

**ప్రమాదంలో గాయపడి కాలు నుజ్జు నుజ్జు**
**కుటుంబ పెద్దదిక్కు హాస్పిటల్‌లో ఆపద అవస్థల్లో కుటుంబం**
**ఆపరేషన్ కావాలంటే ఐదు లక్షలు.. ఖరీదైన వైద్యానికి కాసుల కటకట**
**అపన్న హస్తం కోసం ఎదురుచూపు**
**మీరిచ్చే ఒక్క రూపాయి ఒక కుటుంబ జీవితాన్ని నిలుపు**
**ఆదుకోవాలని ఓ పేద కుటుంబం వేడుకోలు**

**బోథ్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన హనుమంతు ఎలక్ట్రిషియన్ ప్లంబింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేద కుటుంబం కి చెందిన అతనికి ఇద్దరు కూతుర్లు వారం రోజుల క్రితం తన పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యంలో లో బైక్ పైన నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి అతనిని మెరుగు అయిన చికిత్స కోసం ఆసుపత్రి తీస్కొని వెళ్లగా అక్కడ డాక్టర్ లు కాలు కి సర్జరీ



చేయాలి అంటే దానికి 5 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని తెలిపారు. దీంతో ఎటు పాలు పోనీ పేద కుటుంబం తమకు అంత పెద్ద మొత్తంలో ఖరీదైన వైద్యం చేయించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపారు. తమ ఆర్థిక స్తోమత అంతంత మాత్రమేనని చెప్పారు. దయగల దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం అందించాలని ఆ పేద కుటుంబం వేడుకుంటున్నారు. ఎవరైనా డబ్బులు పంపించాలనుకునేవారు ఫోన్ పే నెంబర్ 7671911533 కు పంపించాలని తెలిపారు.

## మారుమూల నార్నూర్ మండలంలో పర్యటించిన

# జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** జిల్లాలోని మారుమూల నా ర్నూర్ మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పర్య టించారు. తడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ , లైబ్రరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించా రు. విద్యార్థులలో పఠన సామ ర్థ్యాన్ని పరిశీలించి,తడిహత్నూ ర్ శివారులో ఎచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆద్వర్యంలో నాటిన వివిధ రకాల మొక్కలను పరి శీలించారు. అనంతరం నార్నూ ర్ మండలం లోని వివేకానంద స్కూల్ ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్ లో ఎచ్ డి ఎఫ్ సి ఆద్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పా ల్గొని ఛాయ చిత్ర ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీ లించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నార్నూర్ మండలాన్ని అభివృ ద్ధి పథంలో ముందుకు తీసు కె ళ్లేందుకు (విద్యా, వైద్యం, తది తర రంగాల్లో ) ఎచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సహయ సహకారాలు అందజేయడం జరుగుతుంద న్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రో గ్రాం నార్నూర్‌లో భాగంగా, హె చ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బీఏఐఎఫ్ సంస్థ సహకారంతో వివిధ అభి వృద్ధి కార్యక్రమంలో డిజిటల్ తరగతి గదులు, గ్రంథాలయా లు, వాడి తోటల ప్రాజెక్ట్, సహ జ వనరుల నిర్వహణ (ఎన్ ఆర్‌ఎం), సోలార్ కార్యక్రమా లు ప్రారంభించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ డీఎఫ్‌సీ ప్రాంతీయ డైరెక్టర్, బీ ఏఐఎఫ్ రాష్ట్ర అధికారి పాల్గొ ని, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న ఈ సమగ్ర ప్రాజెక్ట్‌ను ప్రోత్సహించడంజరిగిందన్నారుగ్రంథాలయాన్ని ప్రారంభించి వి ద్యార్థులతో పాఠాలను చది వించారు.ఉపాద్యాయులు, వి ద్యార్థులు సరిగా చదువుతు న్నారా లేదా చూడాలని, దగ్గ రుండి చదివించి, అర్థం కాని వాటి పై అవగాహన కల్పించా లని అన్నారు. విద్యార్థులు రో జూ గ్రంథాలయానికి వచ్చి చ దువుకోవాలని, తెలియని విష యాలనుతెలుసుకోవాలన్నారు.తడిహత్నూర్ శివారులో దా దాపు మూడు ఎకరాలకు పైగా ఉన్న చేనులో పండిస్తున్న వివి ధ రకాల పండ్లు, కూరగాయ లు ఆకుకూరలు వివరాలను రైతును అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఎచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రీజనల్ మేనేజ ర్ వెంకటేష్ చల్లావార్, జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి, స్టేట్ హె డ్ హేమంత్, ఎమ్మార్వో ,ఎంపి డిఒ,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమలు బతకాలంటే

# సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి...



సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జిలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేత ర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవ డానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్య లు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటు న్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయం లోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

### షెడ్యూల్ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉపాధి రూపకల్పనకు

# ప్రభుత్వం చేయూతనందించాలి





**ఎంఎస్ఎంఈ పాలసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఖానాపూ ర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ నియోజవర్గం షె డ్యూల్ ప్రాంతాల్లోని ఎస్సీ-ఎస్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చేలా ప్రభుత్వం ప్రత్యేక చర్య లు చేపట్టాలని ఖానాపూర్ ని యోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బా బును కోరారు. శుక్రవారం మం త్రి అధ్యక్షతన హైదరాబాద్ లో ని జెఎస్. కృష్ణ మూర్తి హాల్ లో ఎంఎస్ఎంఈ పాలసీపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆది లాబాద్ జిల్లా అత్యంత వెనుక బడిన ప్రాంతమని, ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలా లు పూర్తిగా షెడ్యూల్ ప్రాంతా లని, ఇందులో అనేక మంది ఉ న్నత చదువులు చదువుకొని నిరుద్యోగులగా ఉన్నారని, వా రికీ మొదటి ప్రాధాన్యత కల్పి స్తూ కుటిర, చిన్నతరహా పరి శ్రమలను నెలకొల్పి ఉద్యోగా లు ఇవ్వాలన్నారు. తోటి, కో లాం తెగకు చెందిన ఆదివాసీ లు వెదురుతో అనేక రకాల నిత్యావసర పనిముట్లు త యారు చేస్తారన్నారు. ఫారెస్ట్ ద్వారా కొంత వెసులు బాటు కల్పించి వారికీ ఉపాధి మార్గా లను చూపెట్టాలన్నారు. ఐటీ డీఏ ద్వారా నెలకొల్పిన పలు కూటిర, చిన్న తరహా పరిశ్రమ లు ఉపయోగంలో లేవని వా టిని ప్రారంభించడానికి ప్రభు త్వం ప్రత్యేక చొరవ తీసుకోని పటిష్ట చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వారితో ఎమ్మెల్యే లు, అధికారులు, వివిధ సంస్థ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నార్నూరులో కలెక్టర్ రాజర్షి షా పర్యటన

**నార్నూర్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి )** మండలంలోని బలరాంపూర్, తాడిహత్నూర్, రాజులగూడలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పర్యటించారు. ఈ సందర్భంగా తాడిహత్నూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో లైబ్రరీ, డిజిటల్ తరగతి వ్యవస్థను ప్రారంభించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కంప్యూటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని, కంప్యూటర్ విద్యతో చాలా ప్రయోజనాలు ఉన్నాయని విద్యార్థులకు పలు అంశాల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని కంప్యూటర్పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు కోరారు , మారుతున్న తరుణంలో కంప్యూటర్ విజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం రైతులతో సమావేశమై మాట్లాడి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోహర్చైచ్ డి ఎఫ్ సి రీజనల్ హెడ్ వెంకటేష్, కరుణాకర్, హేమంత్, దుర్గు పటేల్, అధికారులు తదితరులున్నారు.



### మందమర్రి యువతికి

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు

**మందమర్రి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని సినిమాహాల్ ప్రాంతానికి చెందిన సానికినేని అపూర్వ గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా హైదరాబాద్ లో అవార్డు అందుకుంది. సికింద్రాబాద్ వెస్ట్ మారెడ్ పల్లిలోని కస్తూర్బా గాంధీ డిగ్రీ, పీజీ మహిళ కళాశాలలో డిగ్రీ మూడోవ సంవత్సరం చదువుతున్న అపూర్వ వివిధ రాష్ట్రాలలో జరిగిన కబడ్డీ పోటీలలో పాల్గొని తన సత్తా చాటి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అపూర్వను, అలాగే కబడ్డీ కొచ్ దేవపూజాని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించి శాల్వతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో సినిమా హల్ వద్ద నివాసం ఉంటున్న అపూర్వ తల్లితండ్రులు సాయి కుమార్ అరుణ దంపతులను బస్తీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు అభినందించారు..

## ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక నటరాజ్ నగర్ ప్రభుత్వ వెనకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన కులాల అధికారి వి. రాజేశ్వర్ గౌడ్, ఎస్ డబ్ల్యూఓ డి. లత, ఎస్ డబ్ల్యూఓ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గజానంద్ నాయక్

# పుట్టినరోజు వేడుకలు

నవతరం నాయకుడు, యువకులకు మార్గదర్శి, పాత నాయకత్వానికి కొనసాగింపు, ప్రజాభిమానం పొందిన ప్రజా సేవకుడు, పేద ప్రజల పక్షపాతి,నార్నూర్ హ్యాట్రిక్ సర్పంచ్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి పుట్టినరోజు వేడుకలను కుల,మత, రాజకీయాలకు అతీతంగా నార్నూర్ లోని గాంధీ చౌక్ లో పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు.బ్యాండ్ చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేశారు. శాలువలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాలకి అందుబాటులో ఉండే నాయకుడు లభించడం నార్నూర్ ప్రజల అదృష్టమని లిగజానంద్ నాయక్ లాంటి నాయకులు ఉన్నత పదవుల్లో ఉండాలని అన్నారు. నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు సేవ చేయాలని ప్రార్థించారు. బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, మాజీ జేపీసీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోఖండే దేవ్ రావ్, రాథోడ్ దత్త రామ్,పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, జాకురుల్లా ఖాన్, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ సచిన్, సీనియర్ పాత్రికేయుడు దుర్గే మహేందర్, రాము జీవలే, షేక్ సత్తార్, కరీం ఖాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ మొహమ్మద్, అవినాష్ ఆడే,షేక్ మన్సూర్, గోవింద్, యువ అడ్వకేట్ చేతన్, కాంగ్రెస్ యువ నాయకుడు జాకీర్, మోతిరామ్, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్, గుంజ చిన్నయ మరియు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా

# టైలర్స్ డే

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** ధరించిన వస్త్రం వ్యక్తి హుందాతనాన్ని తెలుపుతుంది ఎంత ఖరీదైన వస్త్రమైనా అది అందమైన డ్రెస్ మారిందంటే అది టైలర్ నైపుణ్యమే అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవియన్ జిల్లా 107 ఏ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ కే సి జి ఎఫ్ కెకెట్టి సంతోష్ కుమార్ అన్నారు శుక్రవారం ప్రపంచ టైలరింగ్ డే సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి లో వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి నుండి టైలరింగ్ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న దర్జీలకు ఘన సన్మానం చేశారు అనంతరం దర్జీలతో కలిసి వాసవి క్లబ్ సభ్యులు కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవియన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ హాజరయ్యారు కార్యక్రమంలో వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షులు మైలారపు మధు సుధన్, మాజీ అధ్యక్షులు ఉటూరి నరేష్ కోశాధికారి రాచకొండ మహేష్ కార్యదర్శి కాసనగొట్టు మణికృష్ణ సభ్యులు పుల్లూరు సంతోష్ కల్పన కోడిప్యాక కరుణ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో... మెక్కుడేనా?

**ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ ...**

**పర్సెంటేజి పైనే నజర్ ....?**


**అనధికారికంగా అక్కౌంట్లు మార్చి రుణాలు అందజేసిన డి ఎం సి. ..!**

**కోట్లలో రుణాలు - లక్షల్లో బకాయిలు ..!**

**లబోదిబో మంటున్న బ్యాంకు అధికారులు ..?**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ మునిసిపాలిటి లో ఉన్న ఓ అధికారి ధన దా హం స్వయం సహాయక సం ఘాలకు శాపంగా మారింది. నిరంతరంగా జరిగే ప్రక్రియ కా దని తన పర్సెంతిజి ల కోసం స్వయం సహాయక సంఘాల తో ఆట లాడుకున్నారు ఆ కొం త మంది సిబ్బంది. ఎవరికీ ఎ లాభం లేకున్నా పరవాలేదు, తన జేబు నిండితే చాలనుకొని కొన్ని సంవత్సరాలుగా ఉన్న సంఘాల అకౌంట్ లను కొత్తగా బ్యాంకు లకు మార్చి మెప్మా ని బంధనలకు విరుద్ధంగా ఎలాం టి అంతర్గాల రుణ ప్రణాలిక లు లేకుండానే కొట్లలో రుణా లు అందజేసి వేళల్లో దండుకు న్నారనే అపవాదు మూటగట్టు కున్నారు స్థానిక మెప్మా బాస్. తాను చెప్పిందే వేదం .. ఇతరు లు ఏది చెప్పినా అది వాదమే అనే తీరున కింది స్థాయి సి బ్బంది జులుం చూపించి సం ఘాలకు టోకర కొట్టారని తెలి సింది. ఈ వ్యవహారం లో తీసు కున్న సంఘాలు ఆన్ లైన్ లో లేవు .. వారికి రుణ ప్రణాళిక లు లేవు కేవలం పర్సెంటేజి ల కోసం పేదల ఉసురు పోసుకు న్నారని ఊసురుమంటున్నా రు విషయం తెలిసిన మహిళ లు. అసలు జరిగిందేమిటి. ఇ టీవల స్వయం సహాయక సం ఘాలకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకు అధికారులు మరో అ డుగు ముందుకేసి 20 లక్షల వరకు రుణాలు అందజేస్తున్నా రు. దీంతో కొన్ని బ్యాంకులలో మహిళా సంఘాల అకౌంట్ లు లేవు దీంతో వారు సిబ్బందిని కాక పట్టి వారి బ్యాంకు లో ఖా తాలు తెరవాలని సిబ్బంది వెం ట పడినట్లు తెలిసింది. ఇక ప్రతి సంవత్సరం కొత్త సంఘా లు చేయడమంటే గగనమే. ఏ దో చేసిన 20 లేదా 30 సంఘా లు ఏర్పాటు చేస్తారు. దీంతో అన్ని బ్యాంకు లలో పోటీ పెర గడంతో కొంత మంది బ్యాంకు అధికారులు సిబ్బంది ని మచ్చి క చేసుకునే పనిలో పడ్డారని సమాచారం. గల్లి స్థాయిలో ఉండే ఆర్పిలు ఆయా బ్యాంకు లలో అకౌంట్ ఓపెన్ చేయడా నికి వారి ఉన్నతాధికారుల అ నుమతి కావాలి. దీంతో ఆర్పి లు వారి పైన ఉండే కమ్యూని టీ ఆర్గనైజర్ లకు సమాచారం ఇచ్చి బ్యాంకు లలో అకౌంట్లు ఓపెన్ చేయాలి కాని ఆదిలాబా ద్ లో సీన్ వేరు. ఏడున్న డి ఎం సి. అనుమతి తోనే జరగా లి. ఇక్కడ వచ్చింది అసలు ట్విస్ట్. తనకి అనుకూలంగా ఉ న్న వారికి మద్దతునిచ్చిన డి ఎం సి. అనుకూలంగా లేని సి ఓ లను పక్కన బెట్టి ఆయన స్వయంగా రుణాలు ఇచ్చేందు కు ముందుకొచ్చారని మండి పడుతున్నారు కొంత మంది సిబ్బంది. ఇక్కడే ఓ విషయం అర్థం చేసుకోవాలి " గాడిద ప ని గాడిద , కుక్క పని కుక్కే " చేయాలి కాని ఇక్కడ వ్యవహా రం తారుమారు అయినట్టు తెలుస్తోంది. అక్కడ గాడిదకి తప్పలేదు దెబ్బలు .. ఇక్కడ సిబ్బందికి తప్పలేదు తిప్పలు ఇది అసలు జరిగిన వ్యవహా రం. ఇక అప్పులు ఇచ్చిన వా రు ఆనందంగానే ఇచ్చారు. తీ సుకున్న వారు ఆనందంగానే తీసుకున్నారు. పర్సెంటేజీల రా యుళ్ళు హాప్పీ గానే ఉన్నారు. అసలు ట్విస్ట్ ఇక్కడే స్టార్ట్ అ యింది. తీసుకున్న సంఘాలు కొన్ని రుణాలను సకాలం లో చెల్లించక పోవడం తో విష యం బయటకి పొక్కింది. కొట్ల లో ఇచ్చిన రుణాలు నేడు లక్ష ల్లో బకాయిలుగా మారాయని, ఇటు బ్యాంకు అధికారులు మొత్తుకోగా, కొన్ని సంఘాలు కట్టని కారణంగా మంచి సం ఘాలకు అన్యాయం జరుగు తోందని, రెగ్యులర్ గా ఉన్న గ్రూప్ లకు కుడా రుణాలు అం దడం లేదని మహిళా సంఘా లు లబోదిబో మంటున్నాయి.



### అసలు ఎం జరిగింది...?

ఆదిలాబాద్ పట్టణం లోని హెచ్ డి.ఎఫ్.సి., బ్యాంకు అఫ్ బరోడా, యుకో బ్యాంకు లలో ఈ వ్యవహారం జరిగినట్టు తెలి సింది. అసలు విషయం ఏమి టంటే ఈ బ్యాంకు లలో స్వ యం సహాయక సంఘాల ఖా తాలు లేవు. వీరికి కొత్తగా గ్రూ ప్ లు కావలి. అంటే ఉన్న గ్రూ ప్ లను స్థానిక బ్యాంకు ల నుం డి ఈ బ్యాంకులకు ట్రాన్స్ఫర్ చేయాలి. మంచిగా లావాదేవీ లు చేసే సంఘాలను బ్యాంకు అధికారులు వదులుకోరు. ఈ సమయం లో సిబ్బంది కొంత చాకచక్యంగా వ్యవహరించి బ కాయిలు ఉన్న సంఘాలను, లేదా ఆన్ లైన్ లో లేని సంఘా లను, ఆన్ లైన్ లో ఉన్నా ఖా తాలను మార్చి రుణాలు అంద జేసి పర్సంటేజీ లు నొక్కినట్టు ప్రచారం సాగుతోంది. ఇక కింది స్థాయి సిబ్బంది తప్పు చేస్తే స రి చేయాల్సిన ఉన్నతాధికారే తప్పు చేస్తే ఇక పట్టించుకునే దేవరు. అందుకే అంటారు ఆశ ఉండాలే కాని అత్యాశ వద్దు అని పెద్దల మాట. అందుకే జరిగిన వ్యవహారం లో నిజా లు బయటకు వస్తున్నందున సి బ్బంది అంతా బిక్క మొహం వే సుకొని ఆకాశం లో చుక్కలు లె క్క బెడుతున్నారూ అనడం లో సందేహం లేదు.

# సైన్స్‌తోనే మానవాళికి విజ్ఞానం

**జైనూర్ సిఐ రమేష్**

**జైనూర్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)** సైన్స్ తోనే మానవాళికి విజ్ఞానం అని జైనూర్ సిఐ రమేష్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఓ కే జి ఎస్ కేరళ గ్రామర్ పాఠశాల స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జైనూర్ సిఐ రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని, పిల్లలు ఎంతో శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్సు ఉపకరణాల గురించి వివరాల అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ జ్ఞానేశ్వర్, ఎస్సై సాగర్, మాజీ వైస్ ఎంపిపిలు షేక్ రషీద్, చిర్లే లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్,మాజీ ఉప సర్పంచ్ షేక్ అబ్బు, యువజన నాయకులు జన్నవార్ పవన్ కుమార్, కనక గంగారాం,ఆదివాసీ సంఘం జిల్లా నాయకుడు గేదాం గోపీచంద్, మౌలానా దస్తగిర్, హాఫీజ్ ఇక్బాల్, అజిముద్దీన్, తకొద్దీన్, ముజాహిద్,బుతాలే కిరణ్,పాఠశాల కరస్పాండెంట్ షేక్ జామీల్, ప్రధానోపాధ్యాయుడు షేక్ అఖీల్, పాఠశాల డైరెక్టర్ రిజ్వాన, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు, పోషకులు తదితరులు, పాల్గొన్నారు.





## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా

# జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు







**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ ఘనతను స్మరించుకుంటూ, విద్యార్థులకు శాస్త్రానికి సంబంధించిన అవగాహన పెంచే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి, వివిధ ప్రయోగాలు చేసి, తమ ప్రతిభను చాటారు. ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ శ్రీ రవి ప్రసాద్ మాట్లాడుతూ, "శాస్త్ర విజ్ఞానం మన అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుంది. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను సాధించాలని, పరిశోధనా తత్వాన్ని అలవర్చుకోవాలని" పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రాజారమేష్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, అపర్ణ,కె.ఆలేఖ్య , సాయి సంజన,శ్రావణి, అపర్ణ . విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రంలోని విభిన్న అంశాలపై నిర్వహించిన క్విజ్, పోటీలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.



## జైనూర్‌లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత..ఇద్దరిపై కేసు నమోదు

### ఎస్సై సాగర్

**జైనూర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను జైనూర్ ఎస్ఐ డోలకాసి సాగర్ పట్టుకున్నారు. శు క్రవారం సాయంత్రం జైనూర్ మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ఝరి వైపు నుండి వస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ఇసుకకు సంబంధించిన ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని ఝరి గ్రామానికి చెందిన డ్రైవర్ డి .హనుమండ్లు,ట్రాక్టర్ యజమాని ఇస్మాయిల్ లను విచారించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను పోలీసస్టేషన్ కు తరలించినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మైనార్టీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**జైనూర్, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)** కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా జై నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక ప్రత్యేక శాస్త్రవేత్త సివి రామన్ భరత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల సైన్స్ పరిజ్ఞాన పరికరాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మైనార్టీ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి, పాఠశాల కమిటీ సభ్యులు కేరళ గ్రామర్ పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవి విరమణ చేసిన రాజన్నకు

# ఘనంగా సన్మానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసి పదవి విరమణ చేసిన కాసిపేట 1 గని మెకానికల్ పోర్ మెన్ వొడ్నల రాజన్న ను యాజమాన్యం, ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలు కాసిపేట గని లో పిట్టర్,మెకానికల్ ఫోర్ మెన్ గా పని చేశారు.గని పిట్ సెక్రెటరీ గా , టిబిజికెఎస్ గుర్తింపు సంఘం లో ఏరియా కార్యదర్శి గా,వర్క్ మెన్ ఇన్సపెక్టర్గ గా పని చేశారు.వారిని మేనేజర్ భూశంకరయ్య శాలువా,జ్ఞాపికను అందచేసి సన్మానించారు.అనంతరం గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్,వైస్ ప్రెసిడెంట్ బియ్యల వెంకట స్వామి,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ ఘనంగా సన్మానించారు.బెల్లంపల్లి మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య, వైస్ ప్రెసిడెంట్ మెడిపెల్లి సంపత్,నాయకులు జె రవీందర్, రాజశేఖర్, ముఖ్య నాయకులు సన్మానించారు. ఐఎన్ టియుసి కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్,కార్యవర్గ సభ్యులు మీద సమ్మయ్య,పిట్ సెక్రెటరీ రవీందర్,కన్నయ్య,రాజన్న, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కనుకుల తిరుపతి,కృష్ణ, ఎస్టీ అసోసియేషన్ లైజన్ అధికారి బాబు,దరవత్ తిరుపతి, సిఐటియు నాయకులు వెంకట స్వామి,దెబ్బడి తిరుపతి,ఉద్యోగ సంఘాలు, మున్నూరు కాపు సంఘం మండల నాయకులు సిద్ధం తిరుపతి, అగ్గి సత్తయ్య, ఉష్కామల్ల గోపాల్,బాపు,రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు,మాజీ సర్పంచ్ వేముల కృష్ణ సన్మానించారు. అనంతరం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ రాజన్న మంచికి మారుపేరని,సమస్యను పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు.మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ కంపెనీకి ఉద్యోగులకు వారధిగా ఉంది మంచి సంబంధాలు కొనసాగించారని వారు ఉత్పత్తి ,రక్షణ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించారని అన్నారు.అనంతరం రాజన్న మాట్లాడుతూ మీ అందరి సహకారం వల్ల నే నాకు గుర్తింపు, గౌరవం లభించిందని,ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకొని రావాలని,యువ కార్మికులు బాధ్యత తో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,ఇంజనీర్లు మధుకర్,సంక్షేమ అధికారి మీర్జా జిస్ జీషాన్,ఏఐటీయూసీ పిట్,సేఫ్టీ కమిటీ నాయకులు రాజేందర్,ఆంజనేయులు,అనిల్,రవీందర్,ర ంజిత్,అన్ని యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా దర్జీల దినోత్సవం

**మందమర్రి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని మార్కెట్ హనుమాన్ ఆలయంలో శుక్రవారం మేరు కులస్తులు ఆధ్వర్యంలో దర్జీల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్, మంద తిరుమల్ రెడ్డి, గంప ఆంజనేయులు పాల్గొన్నారు. ముందుగా కుట్టు మెషీన్ సృష్టికర్త విలియమ్ ఎలియాస్ హెూవే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విలియమ్ ఎలియాస్ హెూవే జయంతిని ప్రపంచ దర్జీల దినోత్సవం టైలర్స్ డే గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అని అన్నారు. అందులో భాగంగా దర్జీ చేతి పనిని నమ్ముకున్న వారిని, వస్త్ర పరిశ్రమలోని వారిని గౌరవిస్తూ సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రవీందర్ మందమర్రి పట్టణ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, గట్ల సారంగపాణి, కోశాధికారి సూర్యనారాయణ, కర్నె వెంకన్న, గంగాధర్, లక్ష్మణ్, రవి, సుజిత్, రాము, సూర్య ప్రకాష్, సత్యనారాయణ, శ్రీనివాస్ రాజీనా, రాజు, కుమార్, సతీష్ టైలర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేతకాని మహర్ కులానికి న్యాయం చేయండి

**మందమర్రి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** మందమర్రి హైదరాబాద్ బూర్గుల రామకృష్ణ రావు భవన్ వేదికగా ఎస్సి వర్గీకరణ కమీషన్ ఛైర్మన్ డా.షమీమ్ అక్తర్ ను కలిసి గురువారం వినతిపత్రం అందజేసినట్లు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు ప్రకటన ద్వారా తెలిపారు. ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనకబడిన నేతకాని మహార్ కులానికి న్యాయం చేయాలని అన్నారు. వర్గీకరణలో గ్రూప్ 1, 2, 3 కి బదులుగా ఎ, బి, సి, డి లను ఏర్పాటు చేసి నేతకాని, మహార్ లను గ్రూప్ సిలో ఉంచి, మాల మరియు మరికొన్ని అభివృద్ధి చెందిన కులాలను గ్రూపు డిలో చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాడి గంగాధర్, కామెర అనూష, అనపర్తి యువరాజు, దుర్గం సంతోష్, జుమ్మిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

## ఉద్యోగ విరమణ పొందిన అధికారిని సన్మానించి, జ్ఞాపిక అందచేసిన పోలీస్ కమీషనర్ ఐపిఎస్ శ్రీనివాస్





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏ ఎస్ఐ ని రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ నిమరియు కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన వి. వెంకటేశ్వర్లు ఏ ఎస్ఐ 1678, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం, 1989 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో 35 సంవత్సరాల, 07 నెలల,12 రోజులు విధులు విజయవంతంగా నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ......సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవా చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)** శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల బెల్లంపల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో నర్సరీ నుండి 6వ తరగతి విద్యా ర్థులు స్వయంగా 35 ప్రాజెక్టులను తయారుచేసినారు. పాఠశాల ఉపాధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణ , కార్యదర్శి కొడిపాక విద్యాసాగర్ రావు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి బహుమతులను అందజేశారు. పాఠశాలలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో ప్రధానాచార్యులు, ఆచార్యులు మరియు పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిపై అధికారపార్టీ నాయకుల దాడి



**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28(చెన్నూరు)** కత్తరశాల మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపులో భాగంగా అధికారపార్టీ నేతలు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మహా శివరాత్రి ఉత్సవాలు గురువారం రోజున ముగిసిపోగా, ఈవో రవి ఊరి పెద్దల సమక్షంలో సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున గుడి ఆవరణలో హుండీ లెక్కింపు చేపడుతుండగా, కత్తరశాల గ్రామానికి చెందిన సాట్లపల్లి శ్రీధర్ అనే పాత్రికేయుడు గుడికి ఆదాయ వివరాలు అధికారుల నుండి సేకరించే క్రమంలో అక్కడే ఉన్న అధికారపార్టీ నేతలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న గ్రామస్తులు వారి నుండి శ్రీధర్ ను విడిపించి, పోలీసులకు సమాచారం అందించగా, సీఐ రవీందర్, ఎస్సైలు వెంకటేశ్వర్ రావ్, సుబ్బారావులు సిబ్బంది తో కలిసి ఇరు వర్గాల వారిని శాంతింపజేసి శ్రీధర్ పిర్యాదు మేరకు విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ రవీందర్ పేర్కొన్నారు.



## తూకంలో భారీ మోసం..

### ఇదేంటని అడిగిన పత్తి రైతుపై మిల్లు యజమాని దాడి

**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28 (చెన్నూరు)** పత్తి కొనుగోళ్లలో ఓ పత్తిమిల్లు నిర్వాహకుల భారీ మోసం ఆలస్యంగా వెలుగు చూసింది. ఓ పత్తి వాహనాన్ని ఓ పత్తిమిల్లులో తూకానికి చెన్నూరు మండలంలోని ఎల్లక్కపేటలో గల ఆదిశంకరాచార్య పత్తిమిల్లు తూకం దాదాపు క్వింటా నర తేడా రావడంతో మోసపోతున్నామని గమనించిన ఓత్కులపల్లి గ్రామానికి చెందిన జక్కుల రవి అనే రైతు ఇదేంటని ప్రశ్నించగా, అతనిపై మిల్లు నిర్వాహకులు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. మిల్లు నిర్వాహకుల మోసంపై అధికారులకు పిర్యాదు చేసేందుకు మిల్లు నుండి రైతు వెళ్తుండగా ఎక్కడ తమ మోసం బయటపడుతుందో అనే భయంతోనే తూకం బిల్లును లాగేసుకునే ప్రయత్నం చేస్తూనే మిల్లు నిర్వాహకులు తమపై దాడి చేసారని రైతు రవి ఆవేదన వ్యక్తం చేశాడు. మిల్లు నిర్వాహకులు చేస్తున్న భారీ మోసం బయట పడడంతో అధికారుల తీరుపై, మిల్లు నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో వాహనానికి ఏకంగా క్వింటా నర గండి కొడుతున్న ఇట్టి మిల్లు నిర్వాహకుల చేతిలో వేల మంది రైతులు మోసపోయారని, యాడాదంతా కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్న పత్తి రైతులను ఇలాంటి మోసలకు పాల్పడుతున్న మిల్లు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, మోసపోయి దాడికి గురైన రైతు రవికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
### పట్టణ ఎస్సై జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్ఐ జి రాశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీనగర్, కాకతీయ కాలనీలో సిబ్బందితో కలసి కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వహించారు. సరైన పత్రాలు లేనటువంటి 36 బైకులకు జరిమానా విధించి, నాలుగు మోటర్ సైకిలను సీజ్ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, కాలనీలో కొత్త వ్యక్తులు నేరస్తులు, షెల్టర్ తీసుకొని ఉంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్, మెస్సేజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించరాదన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని తద్వారా వారి జీవితం నిర్వీర్యం అవుతుందని, ఎవరైనా గంజాయి సేవించిన, రవాణా చేసిన పోలీసు వారి దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వా ర్షిక పరీక్షలను పకడ్బందీగా ని ర్వహించాలని ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఎల్ ఆర్ ఎస్ పై రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి శాంతికుమారి శుక్రవా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సంబం ధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడి యో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధా న కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ చ్చే నెల మార్చి 5వ తేదీ నుం డి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్ల పై సమీ క్షిస్తూ ఎలాంటి పొరపాట్లకు, కా పీయింగ్ కు తావులేకుండా ప్ర శాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చే పట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించ కూడద ని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇ



న్విజిలేటర్ లతో పాటు కేంద్రా లను తనిఖీ చేసేందుకు వెళ్లే అ ధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించా రు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా త నిఖీలు చేసిన తరువాతనే లో నికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయా లని అన్నారు. అనంతరం కలె క్టర్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులకు కీలక సూ చనలు చేశారు. పరీక్షా కేంద్రాల కు ప్రశ్నాపత్రాలు తీసుకురావ డం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్ల ను నిర్ణీత పాయింట్ కు తరలిం చేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలో నూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశి తంగా పర్యవేక్షించాలని ఆదే శించారు.పరీక్ష కేంద్రాలలో తా గునీటి వసతి, సరిపడా ఫర్నీచ ర్, విద్యుత్ సౌకర్యం, టాయిలె ట్స్ వంటి మౌలిక సదుపాయా లు అందుబాటులో ఉండాల ని, పరీక్షా సమయాల కనుగు ణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బ స్సులు నడిపించాలని , పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అ మలు చేయాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల ని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వార కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.వీడియో కాన్ఫరె న్స్ లో అదనపు కలెక్టర్ శ్యామ లా దేవి, సబ్ కలెక్టర్ యువరా జ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్డీఓ వినోద్ కుమార్, ఎస్సీ ట్రాన్స్కో, ప్రిన్సిపల్, డి ఎల్ పి ఓ, డీఎంహెచ్ఓ , కలెక్టరేట్ ఏ ఓ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి )** ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో సిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులందరికీ శిక్షణ కల్పించాలన్నారు. జిల్లాల వారీగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల సంఖ్య, పరీక్షా కేంద్రాల సంఖ్య, పరీక్షల నిర్వహణలో పాల్గొనబోయే సిబ్బంది, తదితర వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షల ప్రక్రియ పూర్తయింతవరకు అన్ని సందర్భాలలో పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల ఎస్పీలను సిఎస్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ దుకాణాలను మూసివేసి, 144 సెక్షన్ ను అమలు పరచాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీని కల్పించినట్లు తెలిపారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ గడువు ముగుస్తుంది తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్





అభిలాష అభినవ్ అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6571 మంది ప్రథమ సంవత్సర, 6562 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉండదని, కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఈఓ పి. రామారావు, డిపిఓ శ్రీనివాస్, డి ఎం ఆర్టిసి ప్రతిమారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.